7824

శ్రీరస్తు.

భద్రగిరిశతకము.

భల్లాపేయకవికృతము.



చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారిచే

ప్రకటితము.

1928

పీఠిక.

ఈశతకము రచించినకవి భల్లా పేరయ. ఇతఁడు కౌండిన్యసగోత్రుఁడు లింగనకుఁ బౌత్రుఁడు పెద్దనకుఁ గుమారుఁడు. శతకకవులచరిత్ర మీశతకము నెఱుంగదు. కవి వైదికబ్రాహ్మణుఁడై యుండును.

భద్రగిరిశతకము సింహాద్రినారసింహాశతకము వెంకటాచలవిహారశతకము మట్టపల్లి నృసింహాశతకము తెగలోఁ జేరినవి. యవనులు సైన్యసహితులై వచ్చి హైందవదేవాలయములను భగ్నముగావించుచు తెలిదేశమునందు బయలువెడలి క్షోభ నెదలెగ శతకములు దృష్టాంతప్రాయములుగ నున్నవి. పర స్పరవైషమ్యములతో నిండియున్న హిందువులను లోఁబఱచికొని వారిమతమునకు దేశమునకు సంఘమునకు రాజ్యతృష్ణాపరవశులు మతోద్రేకులు నగుయవనులు గావించినదురంతములు తెలుపుచరిత్రకాలమునాఁటి యీతెగశతకములు భావిచరిత్రమునకుఁ బరమ ప్రమాణములు కాఁగలవు.

నైజాము ప్రభువులవద్దనుండి సామాన్యసైని కోద్యోగిగా నియమింపఁబడిన ధంసాయను యవనుఁడు వెల్పుకొండ (ఇది ఒరంగల్లునకు ఉత్తర మైళ్ల దూరమునఁ గలదు) పై దుర్గములుగట్టి దేశము నాక్రమించుకొనుటకు బయలువెడలి యెన్నియో దురంతములు గావించెను. ఈతనిదురంతములు

దిరిగి భద్రగిరికి వేంచేసెను. వీని నన్నింటిని సమన్వయించితిమేని థంసా భద్రగిరిమీదికి దండెత్తి రెండువందలసంవత్సరము లై యుండునని చెప్పవచ్చును. ఇం పౌనంగజేబు అంత్యకాలమునకు పూసపాటి విజయరామరాజు రాజ్యారంభకాలమునకు సర్వధారిజయసంవత్సరములకు పేరుగా నున్న కాలనిర్ణయమును గూర్చి నచోయొకచో విపులముగా వ్రాయనున్నారము.

ఇంతటి సరళమును సుబోధమును నగు భగవంతునిప్రార్థనయము ప్రశ్నిపూర్వకముల యొక్కడి వ్రాసినసిద్ధరవాక్యములు కవి పాండిత్యమును వెల్లడించుచున్నవి. శ్రీరాముడు పోలవరము వలన యేగుటనో కక శతక మారంభించి తిరుగ వచ్చిన పిదప నై దేవ్లకు బూర్తిచేసియుండును నానీయ శతకరాజములలో నిది యొకటి.


శ్రీపిఠాపురము మహారాజావారు శాశ్వతకీర్తి కృత్యానుసారముగా వ్రాయించిన వ్రాతప్రతి నాధారపఱచికొని యీభద్రగిరిశతకమునకు శుద్ధప్రతి వ్రాసితిమి. యువనవిశ్వవకాలమునాటి కవిశ్రేష్ఠుల చెలువు శతకము గాన యాగరమునకు పాత్రమగునని తలంచుచున్నారము.

వంగూరు.
1-6-26

శేషాద్రిరమణకవులు,
శతావధానులు.

శ్రీ ర స్తు.

భద్రగిరి శతకము.



సీ. శ్రీజానకీమానసో[illegible]వమప్పుర
పంకజాశ్రితః కస్తుగర్భ [illegible]
గర్భనిర్భరసంగర బాణతూణీర
నీరజనాభసన్నిభశుభాంగ
అంగజవైరివినుతపదవద
వనచరవిద్వేషి సుందరకరద్రాజ్ఞ
అబ్జబాంధవకులాఫ్త్రకశిలాన్న
వర నామకరణానివాసకలాప
తే. పవనసంభవ ముఖ్యభక్తపాల
పాలకడలిని విహరించు పద్మనాభ
భద్రగిరివాస శ్రీరామభద్ర రామ
దోషవిదురాంక రఘుకులాంబుధిసోమ. 1

సీ. పద్మభవస్తోత్ర పావనచారిత్ర
పంకజదళనేత్ర బహుపరాకు
దైతేయశిక్షణ ధర్మవిచక్షణ
భక్తసంరక్షణ బహుపరాకు
వారిధిబంధన వాంఛభక్తచందన
భరతాదివందన బహుపరాకు

తాటకిభంజన నాకు[illegible]

పరమనిరంజన జవాబు[illegible]

తె. భద్రగిరినాథ వచ్చు నీపాదపద్మంబు నుంచి

విశ్వవిఖ్యాతిసేయుక [illegible] నిం, భ... 2

సీ. [illegible]యు [illegible]ంచేసిల త్రా[illegible]వై

[illegible]ంచి తాటక నెట్లు [illegible]ంచినావో

రణ[illegible] లక్ష్మై[illegible]ణముల [illegible]ర్చి

కా[illegible] వెట్లు [illegible]చినావో వా

తరవ[illegible] యు[illegible] ని హా[illegible]ట్లు

[illegible] నెట్లు [illegible]చినావో

సంగ[illegible]రంగ[illegible]దుం [illegible]

[illegible] గా[illegible]వో

తే. కాని తెలియుక [illegible] తెలు[illegible]

ఆ/తు[illegible]కవా[illegible] [illegible] సుఖు[illegible]వో[illegible], [illegible]... 3

సీ. కాకంబు గాదు [illegible]ంచి [illegible]/

కాపు కా[illegible] [illegible]ంచి [illegible]

ఉదధిగా [illegible] నుస్సొంగ [illegible]చి

బాణాగ్ర[illegible] నిప్పు [illegible] బ్రోవ

చిత్ర[illegible]ము [illegible]

వెంట[illegible] [illegible]

పు[illegible] నె[illegible] [illegible]జలతల్

[illegible] పాటగ [illegible]

తే. అవని తుచ్ఛల కెదురుగా నని తలంచి
నలసబోతివి సిరిరివాయ నన్ను, భద్ర... 4

సీ. ఖర దూషణాదుల ఖండించితి వటన్న
యహిమకు పుడిలోన నణచి వైచి
మాయామృగంబును మర్దించితి వటన్న
గర్వంబు [illegible]
వాలి నొక్కబాణముచే [illegible] నేసితి వన్న
సాహసోక్తులు [illegible]
[illegible] 218
[illegible] తి వటన్న [illegible]
[illegible] నెక్క [illegible] లజాడ గాంచి
యు [illegible] కెదు, భద్ర.
సుగ్రీవు లొ [illegible] యని వేగ
మేలుకొంచ [illegible] మేలుగలదె
గుహగుహ [illegible] యని
నలసబోతివి [illegible] రాయ నన్ను
మును పులోమజ [illegible] యని
[illegible] గలదె
[illegible] మ [illegible] యని
[illegible] మీ [illegible]
తే. కులము [illegible] లుగు
లు నను [illegible] చన గ నౌనె, భద్ర 6

సీ. చెప్పినట్టుల వినఁజేయ నోపిక కొండ
చరియలయందుండు చరియదుంప
దోదులు తినుశక్తి వాఁడికోఱలుగల
తులువమృగాలలో మెలఁగుయుక్తి
జడలదాలుచు నేర్పు జడదారులనుగూడి
యిడుమలఁ బడు తాల్మి పైదుకులందుఁ ప
బండుకష్టతరంబు పర్ణశాలలయందుఁ
గాపురంబులు సేయుక్రమము తొల్లి
తే. తల్లికోరిక చెల్లించ ధరణిలోన
నేర్పితినటన్నఁబలుమాఱు నెఱపనగునె, భ...
సీ. రఘువంశమున కెంత రట్టడి దెచ్చితి
వరుస పోలవరంబు వలసబోయి
సోకుమూకల కెంత చులుకన నైతివి
వరుస పోలవరంబు వలసబోయి
భక్తకోటికి నెంత భయము బుట్టించితి
వరుస పోలవరంబు వలసబోయి
... ...
... ...
తే. దశరథునిగర్భమునఁ బుట్టి దశశిరస్కుఁ
దునిమి నటువంటి దొరకిది దొడ్డతనమె, భ..
సీ. కైకవరము జ్ఞాపకమువచ్చెనో మల్లి
వనములోఁ జరియింప వసుధలోన ల/

నీలాద్రిపతిఁ జూచి నేరుచుకొంటివో
వలసఁబోవంగ నీవసుధలోన
పట్టిన సతికిఁ జెప్పఁ దలంచి పోతివో
వలస పేరిడికొని వసుధలోన
రామలదేవు కారణజన్ముఁ డని తోఁచి
వగ మియ్యఁబోతివో వసుధలోన
తే. లేక యిటు యేమి వింత ముల్లోకములను
జడిసి వేంచేసితివటన్న జడువుగాదె, భద్ర...
సీ. సౌమిత్రికైనఁ దోఁచకపోయెనా యిట్లు
పోవఁగాదని నీకు బుద్ధి దెలుప
సీతయైనను మీకుఁ జెప్పలేదాయెనా
యిలు వెడలుట మహాహీన మనుచు
హనుమంతుఁ డిపుడు మీయాజ్ఞను వెడలెనా
యోను గాదని మిమ్ము నడ్డగింప
శిష్టరాజగు మీవసిష్ఠు లేఁడాయెనా
యిది బుద్ధిగాదని యెఱుఁగఁజెప్ప
తే. భద్రగిరినుండి శ్రీవీరభద్రగిరికి
వలసబోవుట యిదియేమి వాంఛలయ్య,
సీ. హనుమంతు డెచ్చోటి కనిపితిరో మీకు
జడుపుబుట్టిన యట్టి సమయమునను
సుగ్రీవుఁ డేగువాఁ డొచ్చియుండెనో మీకు
జడుపుబుట్టిన యట్టి సమయమందు

అంగదుఁ డేవంక కల్గిపోయెనొ మీకు
జడుపుబుట్టిన యట్టి సమయమందు
జాంబవదాదు లెచ్చటనుండిరో మీకు
జడుపుబుట్టిన యట్టి సమయమందు
శపులు మీయొద్దనుండిన రిపుల కేల
యోడి వేంచేతురయ్యొ మీరోడమీఁద,
సీ. పట్టాభిషేకసంభవవియోగము జటా
వల్కలంబులు వనవాసములును
యతిపూజ గొనుటలు సతితోడఁ దిరుగుట
లాలి గోల్పోవుట లశవులందు
సంచరించుటలు నిశాచరబాధలు
చెంచుమబ్ధియ వింద లెంచ మొండె
ముక్కు గూల్చుటలు దాని విని ముక్కుగోయుట
క్రోంతి నేయుట బ్రహ్మకులజుఁ జంపు
తే. టిల్లు వెళ్లుట లాదిగా నినకులమున
ననయ మీనాఁడె ధరగల్గె ననియె జనము,
సీ. భరతశత్రుఘ్నులు వరశంఖచక్రముల్
సౌమిత్రి శేషుఁడు జనకతనయ
యిందిర కపులెల్ల బృందారకు లటంచు
స్మృతులెల్లఁ గొనియాడ నతివినోద
లీలలు గల్పించి బేలవై కేవల
మానుషచర్యలు బూనె దకట

వలసలు మీకేల వనవాసము లవేల
వైకుంఠవాసివి వరుసతోడ
తే. మీబలపరాక్రమము లెల్ల మీరె మఱచి
తొలఁగి పోవచ్చునే తురకలకు జడిసి, భద్ర...
సీ. ముసలిమానులతోడ ముచ్చటాడఁగలేక
తురకల కెదురుగా నడుగలేక
మ్లేచ్ఛుల మన్నించి మెప్పు లీయఁగలేక
పారసీకులబాధ పడఁగలేక
అచ్ఛిద్రకర్తల యాజ్ఞ నుండఁగలేక
యపసవ్యరిపుల తె న్నరయలేక
చేరి ఖానులకుఁ దాజీము లియ్యఁగలేక
మును నమాజుధ్వనుల్ వినఁగలేక
తే. పాఱిపోవుట యిదియేమి ప్రజ్ఞ గాదుగు
నెఱిఁగి యేయెండ కాయెండ నిడఁగవలయు, భ..
సీ. తెలివి దెచ్చుకయుండఁ దెన్ను వీక్షింపక
వాహనంబులమీఁది వాంఛలిడక
ద్వారపాలకులకు దారి జెప్పక భక్త
గణములకెల్లను గనులఁబడక
సొమ్ములచందుకల్ చూడనొల్లక కపి
బలములనెల్లను బిలువనీక
సౌమిత్రి కరిగెడి జాడఁ జెప్పఁగలేక
సీత నెత్తుక యతిశీఘ్రముగను

తే. కలముపై నెక్కి మీావంటిఘనులు తొలఁగి
పోవఁగా నౌనె వలసగాఁ బోలవరము, భ...15

సీ. సొమ్ములు బీబీల సొగసు కర్పణజేసి
వాహనంబుల సశ్వవాహులకు
పంచపాత్రలు సురాపానవర్తనులకుఁ
బళ్లెరంబులు మాంసభక్షకులకు
శరగోపములు విప్రశరులకు బంగారు
తబుకులు బలుదునేదారులకును
గిన్నెలు వరుస ముంగిముచ్చులకుఁ బట్టు
పీతాంబరంబులు పింగళాక్షు

తె. లకు నొసంగి యుభయమున సుకము దక్కి
పాఱిపోతిరి మీారున్న యూరువిడిచి, భ... 16

సీ. సంచరించిరిగదా సమదాపసవ్యులు
విమలబృందావనవేదికలను
పీటిబుచ్చిరిగదా విరులచేఁ జెన్నొందు
ఘనమల్లికాపుష్పవనచయంబు
గాళుచేసిరిగదా కళ్యాణమందిర
గారవాహనగృహాంగణము లెల్ల
కొల్లలాడిరిగదా కోమలనవపీచి
కల్ల నొప్పు దివ్యగంగాఘురములు

తే. చూరవట్టిరి పురమెల్లఁ జొచ్చి విప్ర
మందిరములన్ని తురకలు మత్తులగుచు, భ...

సీ. సంస్కృతాంధ్రోక్తులసారంబు లుడివోయి యె/
నపసవ్యభాషల నమరె జగము
పౌండరీకాదులపశుబంధనము దప్పి
కటికి మేఁకలజవా ల్గలుఁగె నూళ్లు పా/
కర్పూరచందనాగరుధూపములఁ బాసి ఉ। వా/
గంజాయి పొగలచేఁ గప్పె గుళ్లు
వేదశాస్త్రంబులు వెలయు బాఁపలపట్ల
మొల్లాఖురానులు మ్రోఁగె నహహా
తే. యేమిచెప్పుదు మీమాయ లెవ్వ రెఱుఁగఁ
గలరు బ్రహ్మాదులకు నెల్ల నలవిగాదు, భద్ర...
సీ. ధర్మపేటనివాసి ధైర్యంబు విడనాడె
వేఁటగోపాలుండు మాట లుడిగె
పాలవంచపురీశు బలహీనత వహించెఁ
గృష్ణసాగరపయ్య క్రిందుఁ జూచె
రామానుజవరపు రాము లూఱకయుండె
సిరివేడి సామి యబ్బురము గదిరె బిరివేడి/
పర్ణశాలేశుండు బహుభంగులఁ దపించె
శ్రీరామగిరివాసి చింత నొందె
తే. భద్రకడనుండి శ్రీవీరభద్రుకడకు
వలస వేంచేయవలసినవార్త వినియు, భద్ర...19
సీ. తురకలతో మైత్రి నెఱప లేవైతివి
లోకత్రయం బెట్లు సాకగలవు

ఉభయవేదాంతసదూహ నుండెడివారు
మంత్రాంగశక్తులు చల్లపఁ గలరె ఋ!
తే. దేవమానవశక్తులతెఱఁగు వదలి ఋవ్వ!
తురకదొరలన్న భీతిలి యురుకు దొరవు, భ...
సీ. సొగసుగా శంఖచక్రగదల్ ధరించుట
తడబాటు చతురహస్తమునవెలయు
ఘనతగా......సనములు దాల్చుట
పురజనంబులకు నద్భుతముగాఁగ
అపుడు కామార్యపుత్రా సేన...
...నేలుటలు సూర్యకులములోన
ప్రజ్ఞ కాపతితపావనబిరుదాంకంబు
చూపుటెల్లను బలుచోద్యముగను
తే. యవనబలములు నల్గడల్ కవిసి మిమ్ము
దోఁచుకొనువేళ శౌర్యంబు దాఁచితకట, భ.
సీ. శంఖంబు కడుబీదజంగంబుచే నున్న
పూదియైనను బొట్టవోసికొనును
చక్రంబు కుమ్మరి సరసనుండిన వేడ్క
కుండలైనను జేసికొనురయమున
గద సుకాలీవానికడనున్న వేవేగ
గోనెపైనము నెత్తుకొనుముదమున
తగనాల్గుచేతులు ధంసాకుఁ గల్గిన
నీఁక నింతరాజ్యంబు నేలుకొనును

తే. స్వామి నీకేల యివి వృథా సరసముగను
వారివారికి దయసేయు వరుసతోడ, భ... 26
సీ. సరసప్రబంధానుసంధానములు గావు
మొల్లాఖురానులమ్రోతగాని
మహీమహీసురల నమస్కారములు గావు
మల్కలు సేయు నమాజుగాని
తగ నర్చకులు సేయు తళిహాలుగావు లా
వుపాలావుదీకి బల్వొల్పుగాని
చందనాగురుధూపసమితిగాదు గుడాకు
గంజాయి పొగలసంఘుంబుగాని
తే. బలిసి తిరునాళ్ల కేతెంచు ప్రజలుగారు
ఘనతరం బైనతురకలష్కరులు తెలియ, భ...
సీ. పన్నీరు నించిన పసిండిగొప్పెల మీకు
సారాలు నిండుసీసాలబారు
దాసులు దెచ్చు తీర్థపుబిందెలే మీకు
పారసీకులమద్యభాండవితతి
భువి భక్తు లొనరించు భోగంబులే మీకు
తురకలు చేయుకందూరిచయము
కల్యాణవేదికాగ్రము నుండుహోమగుం
డంబులే పీర్లగుండములు నీకు
తే. కాకయుండిన యిళ్లేల కాకపుట్ట
దవని తురకలు చిందుచెండాడునపుడు, భ... 28

గర్వేలుగుండ్లుడాకా కోర్వ లేవైతి
వరుల బలంబు లెట్లణఁచఁగలవు
నీస్థలంబున నీవు నిలువ లేవైతివి
భక్తుల నెట్లు గాపాడఁగలవు
మానవాధీశ్వరు మరుగుఁ జొచ్చినవాఁడ
వమరారులకు నెట్లు లభయ మొసఁగి
తే. తకట నిను మనమున నమ్మినట్టి జనులఁ
దొలఁగి వేంచేసితిరి తురకలకు జడిసి, భద్ర...

శ్రీరామ ముద్ర లీతీతిని నీరసముందె
జై నగ్బర్ బకె రను నచ్చు లమరె బాహాసఃర్
గోవిందశబ్దను ల్ గురిమాల్ల యాహాపుఁ
బావు సేసనుపల్కు లావహిల్లె
గరుడాశ్వగజరథవరవాహనముల చేఁ
బరగు నిండ్లను పీర్ల ప్రభలు చెందె
సత్రశాలాంగణాల్ చలువపందిరులు బ
ర్బరచిఖానాల చప్పరములయ్యె
మత్స్యమాంసాదికముల నమరెను గోద
రేవు లెచ్చట గన్న గోరీల నమరె, భ... 21

హనుమంతు నుట్టి సర్వాంగ వేణిలిచేత
నెమరి పైట్టెలమాయ జమరె నొకఁడు
గరుడాళు వారితెక్కలు చెక్కుముక్కలు
నొక్కి మటసముగాఁ జెక్కె నొకఁడు

ఎంబెరుమానారు నింటిలోన సమాజు
చవిచవి(యు) దసిబిసి సలిపె నొకఁడు
వరుసఁ బన్నిద్ద ఱాళ్వారి నొక్కమ్మడి
డ్డేడిక్కలాడించి పీడె నొకఁడు
తే. గిలినజనంబు చింత లేఁటికిఁ దలఁప
రగ వారలు తిరువళ్లెపట్టు నెడల, భ... 22

సీ. అతిరసంబులుగావు ఆరగించి సయారి
కోఁఅమిాసంబులకొనలు పలుక
తిరుపణ్ణేరములుగా వుగుపుగా భుజియించి
పొరలియాడుచుఁ జిన్నబొజ్జ నిమురు
దధ్యోదనముగాదు తెగినంత భక్షించి
గుఱ్ఱుఁ దేన్చుచుఁ గూరుచుండ
వడలు గావు యయోధ్యవాసులతోఁ గూడి
ముచ్చట దెలుపుచు మొనసి మెసవ
తే. చేరి భక్ష్యంబులా గావు చిత్తగింప
కినియు జాల్దంగు మేటిజంగీబలములు, భ... 23

సీ. పుల్లాడిపొంగలి పులిహోరలను మెక్కు
వారికి రణముపై వాంఛ గలదె
శర్కరపొంగళ్లు చవిగొన్న వారికిఁ
బ్రాణంబుపైఁ దీపి బర్వకున్నె
వైష్ణవసద్గోష్ఠి వర్తించువారలు
తురకలమ్కరులపై దుముకఁ గలరె

సీ. గజరథఘీంకారఘుంటారవంబులు
తగవిన్నఁ జెవులు చిందరలు గొనెనొ
కంచుఫిరంగీలు ఘననాదములు విన్న
ఘెల్లున గుండియల్ ఝల్లుమనెనొ
యవనాశ్వఖురపుటజవమున దెసలెల్ల
గదిసిన పెంధూళి గప్పుకొనెనొ
అరబు సిద్దీల పెకాహాదులోపలఁ జొచ్చి
తొలుదొల్త పదములు తొట్రుపడెనొ
తే. కలముపై నెక్కితిరి మీరు ఘనత విడిచి
క్రమముచే సంగరమ్మునఁ గట్టుకొమ్ము, భ... 29

సీ. భరతాదిసహజన్మవరులకు నీపాటి
ఫారసీ చెప్పించు పంత ముడిగి
వ్యాసాదిమునిగణప్రతతి కెల్లను ఖురా
నులు జదివింపఁగాఁ దలఁపుసేయు
పరగ నింద్రాదిదిక్పాలకశ్రేణికి
నెరి సమాజులుసేయ నేర్పు నేర్పు
వారింపఁజాల వాళ్వారాదులకు వేగ
సున్నతీలప్రయత్న మెన్నఁజేయు
తే. చేయకుండిన తురకలు చెడుగువాండ్రు
హద్దు విడివచ్చిరింక మీరాగఁ గలరె, భ...

సీ. సర్వాంగితురకలు సవరించినారింతె
నీలికూసంబైన నెరి ధరించు

మణికిరీటము మ్లేచ్ఛనులులకిచ్చితి వింతె
టోపిరైనను దాల్చు మేపుమీఱ
పావాలు యవనులపాలుజేసితి వింతె
ముచ్చెలైననుగాళ్ల కిచ్చగించు
ఢిల్లీశ్వరునికూఁతు నిల్లాలిగాముందు
నేలితి వింక నీకెక్కు-లేల
తే. మతమువిడుచుట లెల్ల సమ్మతము మీకుఁ
గాముకులకును బ్రజ్ఞలు గలవె తలఁప, భ...31
సీ. గరుడధ్వజము లన్న కాంక్షతోనుంటిరో
డాలైన తగటుజెండాలు జూచి
తమనిత్యసేవవాద్యము లనుకొంటిరో
యరయ బాజాల నెయ్యంబుఁ జూచి
తిరువాళ్ల యంగళ్లతీ రనుకొంటిరో
పరిలేనిదండుబాజార్లు జూచి
వరుసతోడుత భక్తవరు లనుకొంటిరో
దరిలేని బలుసుబేదార్ల జూచి
తే. కాక భువి విభవాహిముఖానుఁ డెంత
మేటిదానవ్రులను గెల్చు మేటికరయ, భ... 32
సీ. ఆవు బైటో యని యాదరింతురుగదా
తురకలతో మైత్రి నెరప వైతి
రాము రా మనుచుఁ దాజీము లిత్తురుగదా
యూరకుండిన మిమ్ము నూఱడించి

కదిదిమిల్లా యని కౌఁగిలింతురుగదా
ఎదురుగా నేఁగిన బెదరులేక
కర్పూరవిడెముల ఘనత నిత్తురుగదా
నజరు పట్టినముద్దె నజరుగలిగి
తే. కానిపని జేసితివి పోటుకానివలెనె
వరుస తురకలపై నల్గి వలసబోయి, భ... 33

సీ. అరబు సిద్దీల దివ్యాజ్ఞలో వర్తించి
చేరి మేఁకలజబా సేయలేక
వరుసతో ధరియించు వరభూషణము లిచ్చి
యొడుకునూనియలఁ జేయుంచలేక
సెట్టిపల్లియవారు చేయునిర్బంధంబు
సొరిది మీాటిఁగఁ గండ్లఁ జూడలేక
తగుగుమాస్తా యనఁదగు నశ్వరాయని
కరుణ నిండారఁగాఁ గాంచలేక
తే. తొలఁగిపోతిరి మీావంటిదొరల నమ్మి
కొలువఁ దగునయ్య దీనులు కొలఁదిమీాతి, భ.

సీ. విల్లునమ్ములఁబట్టి వెల్గులో జొన్పనా
వెడలిపోయెడి దొరబిడ్డలకును
చేతిచక్రము కొల్మిఁ జేర్చనా వెన్నిచ్చి
పాఱిపోయెడి దొరబాలురకును
క్షాత్రధర్మములెల్ల సరసిలోఁ ద్రొక్కనా
తొలఁగిపోయెడి యినకులజులకును

బంటుతనం బెల్ల పాథోధి గలుపనా
వరుసదప్పిన రఘువంశజులకు
తే. అనుచు ఖేచరులెల్ల మిమ్మనఁగఁ దొల్లి
చెలఁగి సింహాసనంబున స్థిరుఁడ వగుము, భ...35
సీ. శంఖంబుకోసము చక్కీలు నిల్పితే
నే నీయ నని పోవ నీతరం బె
చక్రంబుఁ దెమ్మని స్వారీలఁ బంపితే
యడిమల్పుకొనుట నీయబ్బతరమె
గద తెమ్మనుచు వేగఁ గడిదీలఁ బంపితే
తప్పించుకొనఁగ నీతాతతరమె
ఖడ్గంబుకోసమై ఖానుండు మల్లితే
తిరిగి పోవంగ నీదేవుతరమె
తే. వరుస తురకలగతి నెంచి వలసబోయి
నిల్పితివి కూత్ర మీపాటి నీకె చెల్లు, భద్ర.
సీ. ఈపాటి దొరవాట యొఱఁగి యామందర
కైకకు నుపమలు గఱపె వేడ్క
ఈపాటి దొరవాట యొఱఁగి మీపినతల్లి
వెఱవక నిను నిల్లు వెళ్లఁగొట్టె
ఈపాటి దొరవాట యొఱఁగి వేగ సుమిత్ర
కొడుకుసహాయంబు గూర్చి పంపె
ఈపాటి దొరవాట యొఱఁగి శూర్పణఖ రా
వణుతోడ నీస్థితి వరుసఁ జెప్పె

తే. ఎఱుఁగ కవనిజ నీవెంట నేఁగుదెంచె
చెఱను బడియుండవే దైత్యవరుని యింట, భద్ర.

సీ. శంఖంబులోఁ గీర్తిచంద్రిక లిమిడెనో
కనుపట్టదాయె సంగరమునందు
చక్రంబులో భూమిచక్రంబు దాఁగెనో
బలమియ్యదాయె నిబ్బరము గదుర
గదలోపలను కాత్ర మొదిగెనో యరులపై
రాణింపదాయె గర్వంబుదక్క
కత్తిలోఁ గోపంబు నొత్తిలియుండెనో
తునకలపై చుర నులుకదాయె

తే. స్వామి యిదియేమియింత మీసాహసంబు
లెందు వేంచేసె యరులపై మందగించె, భద్ర.

సీ. ఈపాటి దొర వాట యెఱుఁగక మిము నమ్మి
దేశస్థులెల్లను దిగులువడిరి
ఈపాటి దొర వాట యెఱుఁగక మిము నమ్మి
భక్తులెల్లను మ్లేచ్ఛబాధపడిరి
ఈపాటి దొర వాట యెఱుఁగక మిము నమ్మి
సెట్టిపల్లియవారు మట్టుమీరి
ఈపాటి దొర వాట యెఱుఁగక మిము నమ్మి
యశ్వరాయడు భూతలాయనంబు

తే. నొండె నీపాటి దొర వాట ముందెఱింగి
కదనమునకుఁ దురుష్కుండు గదిసె నహహా...

వ మోదు నల్లళ్ళ... 20.9.20...

సీ. భ...శేషంబు...ముల కమి
దినములు గడుపు జగ్గ...నుండవో
తను గానకుండ గంధము ...నల్లఁడించు
కొని నిష్ఠ సల్పు నప్పనఘ...ండు
బీదసాదల దోఁచి పృథ్విని వం...
పన్ని చ్చు వేంకటపతిన్ప్రపాలుఁ
డొఁడయఁ డై మణి దెచ్చి మడుగులోపలఁ జొచ్చి
దాఁగియుండిన వరధనఘనుండు
తే. వారలెల్లను నీవంటివారుగారె
యొనగి యుండిరి యుగచర్య లూహజేసి, భ. 40
సీ. శబరి విందయ్యనే సరభసంబున మీకు
భావింప రామలదేవుభక్తి
హనుమంతుఁ డయ్యనే యతిసాహసుండైన
జోగిపంతులయుక్తి చూడ మీకు
సుగ్రీవుఁ డయ్యనే సారిది గోరుం దొర
కపి తానుఘనుఁడు మీకార్యమునకు
ఘనబుష్యమూకమయ్యనె రాజమాహేంద్ర
వరమెన్న మీమనోవాంఛదీర్ప
తే. కాకయుండిన యిచ్చటి రాక కేమి
కారణం బెన్న మీవంటి ఘనుని కరయ, భ...
సీ. జోగిపంతులకు మెచ్చులు గార్పఁబోతివో
యింగిరీజుల ప్రాపు నిచ్ఛగించి

తురకరూపము దాల్చితేటివచ్చెనో మ్లేచ్ఛ
సంహార మొనరింప జగ మెఱుంగ
శాఖామృగంబుల జతగూర్చ ఋశ్యమూ
కము జేరఁబోవుటో క్రమముతోడ
నన్ను ధన్యునిజేయ నాచేత పద్యముల్
చెప్పింపఁ బూనుటో యొప్పమీఱఁ
తే. గాక యిదియేమివింత ముల్లోకములను
వలస వేంచేసితి రటన్న యలుసుగాదె, భ...42
సీ. అరయంగ మీకు భద్రాచలం బయ్యెనే
పాలుపుమీఱఁగ రాజు పోలవరము
కోవెల ప్రాకారగోపురా లయ్యెనే
తలుపులు లేని కఱవడికయిండ్లు
కల్యాణమంటపాగారంబు లయ్యెనే
సంతమామిళ్ళలోఁ జప్పరములు
భువి నెన్నఁగా రథోత్సవమయ్యెనే మీకు
వాహనసహితప్రవర్తనంబు
తే. మేలురాజ్యంబు తురకలపాలుజేసి
హార వృషభమధ్యమున నుండు టర్హమగునె,భ.
సీ. గోవిందరాజులు గురులఘుత్వము మది
దలఁపక మీవెంటఁ దగిలె నెట్లు
రంగనాయకులు శ్రీరంగాధికారంబు
నెఱుఁగక యేరీతి నేఁగుదెంచె

నరసింహుఁ డుగ్రంబు నట్టేటిలోఁ గల్పి
వెడఁగునై యొటుల మీా వెంటవచ్చె
క్షేత్రపాలకుఁడై శ్రీరామలింగంబు
ప్రమథులతో నెట్లు పాతిపోయె
తే. అహహ సహవాసుగుణము వీరందఱకును
సంభవించెను గాఁబోలు జగమెఱుంగ, భ...44
సీ. బిబ్బిలసిబ్బెంపు బిగువుగుబ్బల నీదు
వజ్రాలపతకముల్ వరలవలెనొ
పారసీకాంతలపాపట్లయందు నీ
ముత్యాలపేరులు మురియవలెనొ
తురకబిత్తరులపెందురుములలో వేడ్క
మొగలిపూరేకులు ముడువవలెనొ
యవనాబ్జవదనవకఁపు మేనులఁ
బీతాంబరము గేషు బెనఁగవలెనొ
తే. కాక యిది యేమి నీసొమ్ము లోకమెఱుఁగ
మానవులు వేగ హరియించి మనఁగలారె, భ..
సీ. తూర్పునాఁటితెనుంగు దొరతనంబులుగావు
తోమాలలంది సంతోషపడను
దక్షిణదేశంపు ద్రవిడసాములుగారు
వినియోగములు గొని వేడ్కఁ జెందఁ
బశ్చిమమహారాష్ట్రప్రభువరేణ్యులుగారు
పాదతీర్థంబున మోదమొంద

ఉత్తరదేశంపు టోధ్ర రాజులుగారు
దర్శనమాత్రానఁ దనివినొంద
తే. యవను లర్థాతురు లటన్న సవి యెఱింగి
వస్తువాహనవిభవముల్ వదలి తహాహ, భ...
సీ. ధీమంతులెల్లను దెప్పించుకోక రా
రో మీస్థలానికి రూఢి మెఱయఁ
గవులు పంపింపక కదలరో మీమొఖా
సాలకెల్లను గడుశాశ్వతముగ
సనదులు పుట్టక సనుదెంచరో యగ్ర
హారీకులకును మహాదరముల
వరుసతోడుత పరవానాలులేక వేం
చేయరో భూసురశ్రేణికెల్ల
తే. తురకలెల్లను మీత్రోవఁ ద్రొక్కకుండ
ధరణి తాఖీదు లియ్యక తర్లినారొ, భ... 47
సీ. ద్వాత్రింశదాయుధోద్ధరణంబు గావించి
నెరి తుపాకులఁబట్ట నేరవైతి
సకలదానవులను సంహరించు టెఱింగి
తురకలతోఁ బోర నెఱుఁగవైతి
కుక్షిలో లోకముల్ కుదురుసేయుట నేర్చి
మీఁటె సొమ్ములవాంఛ నేరవైతి
పదునాల్గులోకముల్ పాలించుట యెఱింగి
నీదు రాజ్యము కావ నేరవైతి

తే. వవని తెల్లనివెల్లఁ బాలనుచు నమ్మి
మోసపోతిరి గర్వంబు మొదల దొట్టి, భ...48

సీ. అగ్నివర్ణాదివీరాగ్రేసరులకంటె
మిక్కిలె పొర్దాదు లక్కజముగ
వృశ్చికరోమాదివీరుల కినుమడే
సిఫీరుషెంపేరులసిద్ధస్థలము
ఇంద్రజిత్తాదుల కెక్కుడే తలపోయ
ధరణిలోఁ బలుగుముండాను లరయ
యవనరాక్షసమాయ కధికమే లెక్కింప
మొగలాయి వర్త్మంబు మొగి దలంప
తే. పోసఁగఁ ద్రేతాయుగంబు రక్కసులకంటెఁ
గలియుగమునాఁటితుర్కలు ఘనమె మీకు, భ.

సీ. కపులచేఁ గటిపింప చపలదైత్యులుగారు
జెంజెరి హలుక్కాల చెడుగుదొరలు
రాళ్లచే నడపింప రాక్షసావళిగాదు
వడినెన్న బారుజవానుగములు
లగ్గలుపట్టింప లంకాపురముగాదు
మహిని జాఫరగడిమహాలుగాని
పిలిచి కొల్వియ విభీషణుండిలగాఁడు
బిగిగల్లు నలయారుబేగుగాని
తే. చేసితివి మ్లేచ్ఛజనముతోఁ జెలిమి వెఱపుఁ
గఱపఁ బూనియు వెఱచిన క్రమముదోఁప, భ.

సీ. పితృవాక్యమునకునై పినతల్లి కోరిక
గడుసఁగా నేరీతి గడఁగినావో
కడఁగినవాఁడవై ఖరదూషణాదిరా
క్షససమూహము నెట్లు చదిమినావో
చదిపినవాఁడవై శాఖామృగశ్రేష్ఠు
నేగతి బంటుగా నేలినావో
యేలినవాఁడవై యెటువలెఁ గపులచే
ఘనవార్ధి నేక్రియఁ గట్టినావో
తే. కట్టి లంకాధిపుని నెట్లు గొట్టినావో
యిట్టిధైర్యము గలదొరపట్టి వరయ, భ... 51
సీ సోమకాసురునితోఁ జొచ్చి పాథోరాశి
మత్స్యమై సుఖలీల మరగినావో
కూర్మరూపముచేతఁ గుంభిని జోరఁబాఱి
వ్రేగుచే బయలికి వెళ్ల లేదో
వరహావతారమై వసుధ వర్తించిన
సిగ్గుచే మూలలఁ జేరినావో
బాలునిపల్కువెంబడి వేగరా నుక్కు
కంబములో దాఁగఁ గడగినావో
తే. కాక నిజరూపమునను న్న ఖలులుజేయు
చేతలకు నూరకుందువే చేయ మఱచి, భ...52
సీ. బలిచేత దానంబుఁ బ్రార్థింపఁబోతివో
కుబ్జరూపముచేతఁ గుటిలబుద్ధి

పరశుహస్తుండవై పార్థివావలి ద్రుంచి
ధరయేలఁ బోతివో ధర్మనిరతి
మునుపటివనవాసమును జెందునాయాప
ముడుపుకోఁ బోతివో యుత్సుకమున
తడయక గొల్లబిత్తరుల నిత్తఱిఁ జేసి
కరుణింపఁ బోయితో కాముకేళి
తే. అహహ బౌద్ధుండవై ఖాను లాగడమునఁ
జేయుపనులన్ని జూచెదు సిగ్గెఱుఁగక, భ...53
సీ. అవనిలోపలఁ గాలయవనునినాఁటి నీ
పాఱుబోతుగుణంబు బాయదయ్యె
కొంచెబాఁపఁడవయి కోరినబలినాఁటి
మంకుబిచ్చపుబుద్ధి మానదయ్యె
పరగఁగఁ బితృవాక్యపరిపాలనమునాఁటి
దుడుకుకష్టతరంబు తొలఁగదయ్యె
పండాలచేత దుర్భాషలఁబడునట్టి
పుడమి మొండితనంబు పోవదయ్యె
తే. నేఁటికైనను నెన్నన్న మాట వినక
తొలఁగి యిట్లుండుటకు నేమిఁతోఁచదకట,భ...
సీ. తాటిపండులు దిని తనిసినవారికి
శాల్యన్నమన్న ముచ్చటయుఁ గాదె
దుంపతోడులు దిని దొరకొన్నవారికిఁ
బరమాన్నమన్న సంబరముగాదె

తాడురొట్టెలతోడఁ దపము జేసినవారి
కతిరసాలన్న నెయ్యంబు గాదె
నారచీరలుగట్టినట్టి వారికిఁ బట్టు
పీతాంబరములన్నఁ బ్రియము గాదె
తే. చెంచునుద్దియవిందారగించినట్టి
దొరకు రాజులవిందన్న దొడ్డగాదె, భ...
సీ. క్రూరదానవులను గీరినచక్రంబు
మొఱపలు బోయెనో మోటువడెనో
పగతులశిరములు బద్దలుగాఁ జేయు
గద త్రుప్పుబట్టెనో కలికెనొక్కొ
రావణాదులమీఁద రవణించు పెనువిల్లు
నడిమికి విఱిగెనో నారి తెగెనొ
శత్రువర్గమునెల్ల సమయించు పెనుతూపు
కాకంబు మ్రింగెనో కాడువడెనొ
తే కాక యిది యేమి యవనులు కానుజేసి
మండపాగారములు మట్టుమసలి రహాహా, భ...
సీ. తాటకపై నుగ్రతరముగ వెడలిన
బాణంబు లెక్కడఁ బడియె నొక్కొ
ఘనసుబాహుని బట్టి ఖండించి వైచిన
శరము లెచ్చోటికి నరిగె నొక్కొ
చిత్రమృగముమీఁదఁ జిందుచెండాడిన
మార్గణం బెచ్చోట మడిసె నొక్కొ

వాలిపై నవలీల వ్రాలి జీవముగొన్న
యాశుగం బెచ్చట నణఁగె నొక్కొ
తే. అవని యవనులు మీరాజ్య మాక్రమించి
యేలుకొనుచున్న తఱి ప్రాలుమాలె దకట, భ.

సీ. అంగదసుగ్రీవహనుమదాదులకు లా
ల్కుడతాలు దొడిగించు గుఱుతుమీఱ
జాంబవత్ప్రముఖాదిశాఖామృగంబుల
గారడీ యాడింపఁగాఁ దలంచు
ముసలముద్గరశూలముల మార్చి చెకుముకి
బందూకులు ధరింపఁ బాటిసేయు
వరుస గీర్వాణముల్ వదలించి వేవేగ
తురకమాటలు నేర్పు కఱకుమీఱ
తే. మీకు దేవత్వము వహించి మేటినంచు
మీఱి వేటొకరీతిని మెలఁగరాదు, భ... 58

సీ. సూకరరూపంబు సూచన వినిగదా
విడిచిపెట్టిరి నిన్ను వెర వెఱింగి
బలి బిచ్చమెత్తినబాపఁడ వనిగదా
విడిచిపెట్టిరి నిన్ను వెర వెఱింగి
ఢిల్లీశ్వరున కైనయల్లుఁడ వనిగదా
విడిచిపెట్టిరి నిన్ను వెర వెఱింగి
పాఱిపోయినవానిఁ బట్టరాదనికదా
విడిచిపెట్టిరి నిన్ను వెర వెఱింగి

తే. కాక యుంచిన తురకల గడచిపోవఁ
గలరె మీవంటివారలు క్రమముతోడ, భ...

సీ. శేషావతారవిశేష మెక్కుడఁబోయి
లక్ష్మణార్యునకు సలక్షణముగ
శంఖచక్రాన్వయసంజ్ఞ యొచ్చుటఁ జెల్లె
భరతశత్రుఘ్నుల కరయ భువిని
లోకమాత్రాఖ్య యేలోకంబునకుఁ జేరె
భూమిపుత్రికి నెన్న భూమిలోన
ఆదినారాయణాహ్వయ మెందులకు నేఁగె
రామాఖ్యగలమీకు రమణతోడ

తే. తురకలెల్లను దొరవని సరకుగొనక
మంటపాగారముల మట్టుమసలి రహాహా, భ...

సీ. చెక్కులు నిమురక సీతాభిరాదులఁ
గని యూరకుందురే మనసు నిల్పి
పాటిపోవఁగనైనఁ బట్టెలు నాకక
విడుతురే వైష్ణవవితతినెల్ల
బిరుసుగడ్డంబులఁ బెఱుకక రిత్తగా
నాదరింతురె వసిష్ఠాదిమునుల
ముక్కులు గఱువక మునుమొనకట్టి పో
నిత్తురే కపినాయకోత్తములను

తే. మొగలుబచ్చాల కగుపడ దగదటంచుఁ
తొలఁగిపోతి రిఁకేటికి దొరతనంబు, భ... 61

సీ. పురలక్ష్మి నురువడి చెఱవట్టి కీడులో
వనలక్ష్మికరపల్లవములు నులిమి
గంగను గదిసి వేగమె ధైర్యలక్ష్మిని
జేకొని ధనలక్ష్మిఁ జెట్టవట్టి
రాజ్యలక్ష్మిని సంగరమునఁ బెండిలియాడి
ధాన్యలక్ష్మిని పరదార్లకిచ్చి
ఘనగజాంతర్లక్ష్మి గైకొని వేవేగఁ
గీర్తికాంతకుఁ గులగిరు లొసంగి
తే. నట్టి ధంసాను శిక్షింప నలవిగాక
యడుగుకొంటివి నృపతులకడుపుకొఱకు, భ...
సీ. హారువిల్లువిఱువక వరపుత్త్రి నీయంగ
జనకరా జేమి విచారపడెనో
పరశురాముని భంగపఱుపఁగా నెంచిన
దశరథుం డేరీతి తల్లడిలెనో
మిముఁ గాపుఁజేసి యాగముఁ బూర్తిచేసిన
కౌశికుం డేమి వ్యగ్రతఁ గొనియెనో
వనరాశి గట్టి రావణుఁ ద్రుంచఁ గనిన వి
భీషణుం డేరీతిఁ బెగడువడెనో
తే తురకబలకోటివలని యాతురత పోల
వరము వేంచేసినట్టి దుర్వార్త వినిన, భ... 63
సీ. వరుసఁ గోడలిదురవస్థలు విన సారె
కౌసల్య యేగతిఁ గాంచెనొక్కొ

మీ ప్రవా మెల్ల సుమిత్ర యాలించి గా
సిలి దుఃఖవారాశిఁ జేరె నొక్కొ
కలకాల మీరీతిగడుపంగఁ గాలంబు
విని కుందు లేమని వెఱచి రొక్కొ
గతకాలమునఁ బండ్లు కానుక యిచ్చిన
శబరి యేగతిఁ జింతపడిపె నొక్కొ
తే. అహహా భద్రాద్రినుండి మీ రరిగి పోల
వరము వేంచేసినట్టి దుర్వార్త వినిము, భ...64
సీ ఆదిభిక్షునిఁ బెండ్లియాడినపార్వతి
కన్నవస్త్రముల కే మాపదయ్యె
కోరి బాపనిఁ జేసికొన్న సరస్వతి
కడుపులు వచ్చెనే యిల్లులేక
కాళ్లులేనిఫణీంద్రుఁ గట్టుకొనినయుర్వి
కూరులేదాయెనే యుండుటకును
తనువులేనివయారిఁ దగిలి రతీదేవి
సుఖపడదాయెనే సురలు మెచ్చ
తే. భళిర మీవంటి ప్రభుఁ జెట్టవట్టి సీత
సకలవెతలకు లోనయ్యె సరవితోడ, భ... 65
సీ. పొరుగువాళ్ల వెంబడి తిరుగుచునుండు ల
క్ష్మీదేవి కేయపకీర్తి వచ్చె
సభలలో నేప్రొద్దు సంచరించుచునుండు
వాణి కేమపకీర్తి వచ్చె జగతి

వేలారుమనువుల కాలయు మైయున్న
భూదేవి కేమి తప్పులు ఘటిల్లె
శివునిఁ బాసి సముద్రుఁ జెందినపార్వతి
సవతి కే మాడికల్ సంభవించె
తే. తోడునీడయి మీ వెంటఁ గూడియున్న
సీతదురవస్థ లేమని చెప్పతరము, భ... 66
సీ. జనకుఁ డిచ్చెను బన్నసరమంచును సురూప
తెలుపు సీతామహాదేవి యిష్ట
జనులతో నూర్మిళ తనతల్లి యొసఁగిన
పచ్చలకళలని బల్కు ప్రాణ
సఖులతో మాండవి సరవి కెంపులనత్తు
పొలుపును గనుఁగొని మురియు బంధు
వర్గంబులో జాళువావల్వ శ్రుతకీర్తి
మేనమామ యొసంగె మిథిలయందు
తే. అనుచుఁ గొనియాడు పుట్టింటిఘనత మెఱయ
వారి నేరీతి నోదార్ప వశము నీకు, భ... 67
సీ. గుజరాతికెంపులకుంటేళ్లు చెవుల ధ
రించదాయెఁగదయ్య వాంఛదీర
వరుణదేవుఁ డొసంగు వజ్రాలకమ్మలు
పెట్టదాయెఁగదయ్య ప్రేమదీర
అలకుబేరుఁ డొసంగు నద్దాలరవిక పైఁ
దొడుగదాయెఁగదయ్య యొడలునిండ

కట్న మిందురఁ డోసంగు గంటలమొలనూలు
గట్టదారయెఁగదయ్య కాంతదీర
తే. వేడ్క దినములు నడవుల వెంటవెంటఁ
ద్రిప్పితిరి సీత నూరక తప్పులేక, భ... 68
సీ. తెచ్చితి కీర్తి కీర్తివిశారదు లగుని
క్ష్వాకువంశోద్భవఘనుల కెల్ల
యేలితి వవనిలో నెలమి శంకరగిరి
హాసనుబాదాలు మహోద్భుతముగఁ
దోలితి వరుల హద్దులు తప్పి రాకుండ
భక్తకోటికి ముద్దుభావ మలర

తే. నేమివర్ణింతు మీపాత్ర మేమనెంతు
లోకు లెఱుఁగంగ నీమూఁడులోకములను, భ.
సీ. అల పాకశాసనునైనను యాచించి
చేయించు ముత్యాలచేరుచుక్క
రమణతో దుత ధర్మరాజుకుదయబుట్ట
నడిగి చేయించు ముత్యాలనత్తు
వరుణదేవునినైన వరుసతోఁ బ్రార్థించు
కలకొద్ది జేయించు కమ్మజోడు
రాజరాజును గోరి తేజంబుతో ముందు
నిప్పించు సవరంపుఁ గొప్పె ముందు

తే. పేద పోడుము లివియైనఁ బెట్టనున్నఁ
జూపరులకెల్ల మిక్కిలి చులకదనము, భ... 70

సీ. ఇల్లు నప్పులగంప యిల్లాలు చలచిత్త
పాన్పు నాగులపుట్ట వదినె జ్యేష్ఠ
గొల్ల పెంపుడుతల్లి కోడలు రాఁగ కూఁ
తురు పాముఁబోతు ఆతురుఁడు సఖుఁడు
మనుమఁడు తంద్రి కాముకుఁడు కుమారుండు
క్షయరోగి మఱఁది వంచకుఁడు తండ్రి
అన్న పానఘనుండు నరయ నిష్టుఁడు పేఁడి
వేసదారివి నీవు వేయునేల
తే. ఇన్నియును నాదునెమ్మది నెఱిఁగియుండి
కొలిచితిని మిమ్ము విశ్వాసగుణము దలఁచి, భ.

సీ. పన్నీరు కాసాల పరగనించినభాతి
నెనయంగఁ బ్రమథు మూరెత్తురీతి
వరుస ముత్యాలుకోవలు నించినక్రమంబు
మల్లెపూసరములు మలువుమాడ్కి
విరిజాజిపై సుధావృష్టి దోఁగినరీతి
కస్తూరివీణెయల్ గలుపుపోల్కి
పరగ నౌదాతుగంపలు పంపినక్రమంబు
తేనెబానలతెరల్ దీసినట్లు
తే. నీదునామామృతంబు నానేర్చినంత
కొల్లలాడెద భక్తులు నుల్లసిల్ల, భ... 72

సీ. సర్వమొఖాసాలు చాలని మీకేల
కట్టడి నేరీతి గడచెనయ్య
బహ్వావసరములు భక్షించు మీ రెట్లు
నొక్కప్రొద్దున కోర్చి యుంటిరయ్య
సంగీతసాహిత్యసద్గోష్ఠి గలవార
లొంటి మీ రె ట్లొంటిగుంటిరయ్య
తిరువీథు లెడపక తిరిగెడి మీ రెట్లు
గడపదాటక ప్రొద్దు గడపితి రహ
తే. వాహనంబులపై నుండువారి కహహ
యోడపై నెక్కఁగా నెట్లు గూడె నయ్య, భ.

సీ. పదియు రెండేఁడుల ప్రాయంబువాఁడవై
ఖంచి తాటకను శిక్షించు టెఱిఁగి
రణశూరులగు దైత్యగణములఁ బరిమార్చి
కౌశికుజన్నంబుఁ గాచు టెఱిఁగి
తరములఁబట్టి యెత్తఁగరానిహరువిల్లు
చెఱకుగైవడి చేత విఱచు టెఱిఁగి
సంగరరంగవిశారదుండైన భా
ర్గవరాము నవలీల గడపు టెఱిఁగి
తే. దూరితిని మిమ్ము రోషంబుదొట్టి రిపుల
మదమణంగించునట్టి సమ్మదమెలర్ప, భ... 74

సీ. ప్రారబ్ధ మనుభవింపని భక్తజనముల
యాతనలను ద్రుంప మీతరంబె

కారణ హేతువికారముల్ దప్పింప
నధికులఁ జేయ మీయయ్యతరమె
మిము తొల్లి పూజించి మీవరంబులు గొన్న
ధంసాను గెల్వ మీతాతతరమె
గతజన్మమునఁ బెట్టి గతిలేక పుట్టిన
దీనులఁ బ్రోవ నీదేవుతరమె
తే. అనుచు జను లెల్లఁ గొనియాడ వినఁగ లేక
దూరితిని నాదుదోషముల్ తొలఁగఁ జేయు,భ.
సీ. ఈతఁ డాధంసాను నెదిరి పోరఁగ లేక
పాఱిపోయిన రామపార్థివుండు
ఈతఁ డాయరికి వెన్నిచ్చి పోలవరంబు
దరికిఁ జేరిన సుమిత్రాతనూజుఁ
డీపె కాకలపొమ్ము లిచ్చి మ్లేచ్ఛులబాధ
పతికిఁ దప్పించిన భాగ్యమూర్తి
ఈతఁ డాపగ నెళం బిడె వచ్చెనని చూపి
భయము బుట్టించిన పావనియని
తే. పల్కుదురు సామి మిముఁజూచి ప్రజలు కార్య
భార మెఱుఁగక కోపింప వలదు తండ్రి,భ...76
సీ. పిఱికివాఁ డంటిఁగా యురుదానవాదుల
గర్వ మడంచినఘనుని నిన్ను
లోభివాఁ డంటిఁగా లోకంబు లెఱుఁగంగ
లంక దానముజేయు రాజు నిన్ను

బలహీనుఁ డంటేఁగా బలిమి సముద్రుని
బాణాగ్రమున నిల్పు జాణ నిన్ను
వెఱ్ఱివాఁ డంటేఁగా వెర వెఱుంగక కోఁతి
గములచే వారధి గట్టినట్టి
తే మిమ్ము లోకోపకారిని నెమ్మిఁ బూని
దూరితిని గాక మీవంటిదొర గలండె, భ...

సీ. అల కుచేలుని చేరెఁ డటుకుల భక్షించి
సంపద లొసఁగిన సరసగుణుఁడ
గజరాజు మొసలిచే గాసిలి మొఱవెట్ట
కాచి రక్షించిన కమలనాభ
కలఁ డనఁ బెన్నుక్కు కంబంబులో నుండి
వెడలి బాలునిఁ గాచు వీరవర్య
తలఁచిన ద్రౌపది తలఁపు వెంబడి మాన
భంగంబుఁ గాచిన ప్రభువరేణ్య
తే. లోభివంటిని పగఱకు లొంగితంటి
పిఱికివంటిని నేరక యుఱికితంటి, భ... 78

సీ. పగతుఁడై బహుఘనార్భటిఁ జేరవచ్చిన
కాళియఫణివర్యుఁ గావలేదె
సీతను జెఱఁగొన్న పాతకాగ్రేసరు
ననుజుని శరణన్న మనుపలేదె
మీశరణార్థియై మెలఁగి కావు మటన్న
కాకాసురునితప్పు గడుపలేదె

... ...

... ...

తే. పృథివి శరణాగతత్రాణబిరుదు గలుగు
దొరవనుచు మిమ్ముఁ బలుమాఱు దూఱినాఁడ, భ.

సీ. పితృకార్యమునకునై పినతల్లికోరిక
వెలువకఁదీర్చిన వేల్పు నిన్నుఁ
బాదరేణు వహల్యపాపంబు లెడఁబాపి
ధవుని గూర్చిన పుణ్యధనుని నిన్నుఁ
దగఁ గన్న పగవానితమ్ముని లంకలోఁ
బట్టంబుగట్టిన ప్రభుని నిన్ను
ఘనసుబాహునిఁ బట్టి ఖండించి కౌశికు
సవనముఁ గాచిన సర్వసముని నిన్ను

తే. భక్తలోకోపకారార్థపరుఁడ వగుచు
దూరితిని వాదులోకంబుఁ దొలఁగఁజేయు, భ

సీ. చిలుకకు మాటలు చెప్పి రామా యను
చేడియ మోక్షంబు చెందలేదె
వరుస దారులు దోఁచి వాల్మీకి రామరా
మా యని మీకృపం బ్రబలలేదె
పతిశాపగతినుండి పాదరేణువు సోఁకి
పాషాణ మింతియై పరగలేదె

... ...

... ...

తే. పృథివి శరణాగతత్రాణబిరుదు నీకుఁ
గాక యితరుల కెందైనఁ గలుగఁ గలదె, భ...

సీ. కంటినేమో నాదుకఠినచిత్తమునందు
నిలిపిన నీపదనీరజములు
అంటినేమో నాదునఘువంశ మూర్తిలో
సంచరించఁగ మేనఁ జెమటలూరి
సోఁకెనేమో నాదు మఱుకు లోఁజూపులు
మూచుచుండఁగ ముఖసుందరంబు
... ...
... ...

తే. సామి యిఁక నేరములు నీరుఁబుఁజేసి
కాచి రక్షించు నత్యుగ్ర గడలుకొనఁగ, భ...

సీ. కొల్లలాడితినని కోపింపఁబోకుఁడీ
యవని మీదివ్యనామామృతంబు
వీటిఁబుచ్చితినని వింతగాఁ గనకుఁడి
కృతులందు మీగుణకీర్తనములు
కాకుఁ జేసితినని కంటకపడకుఁడీ
ధరణి మీదివ్యకథారసంబు
ఎఱుఁగఁబల్కితినని యొగ్గుగాఁ గనకుఁడీ
మహిని మీమర్మకర్మంబు లెల్ల

తే. పంచిపెట్టితినని కోపగించవద్దు
సరస మీపద్యముల్ చెప్ప సంతతంబు, భ...

సీ. వేయుకన్నులుగల వేల్పురాయనికైనఁ
గనుఁగొనరాని శృంగారరూప
వేయునోళులుగల వీనులకంటికై
న వచింపరాని యనంతనామ
వేయుచేతులు గల్గు వేఁడివేల్పునకైన
పూజింపఁగాఁగాని పుణ్యమూర్తి
నాలుగుమోముల నలువొందుసుతుకైన
వర్ణింపఁగాఁగాని వరచరిత్ర
తే. తగదు తగదని మూఢచిత్తమున నిన్ను
నిల్ప శక్యంబె నావంటి యల్పునకును, భ....84
సీ. పనుపట్టితే యొక్కపవనసుండు చనుదెంచి
యరిబలంబులను జక్కాడలేఁడె
సెలవిచ్చితే యొక్కబలిమిని నీలుండు
నని విరోధులఁ దెగటార్పలేఁడె
ఆనతిచ్చిన యొక్కయంగదుఁ డెదురేఁగి
పగతులయుసురులఁ బాపలేఁడె

తే. స్వామి సాత్వికరూపవిచక్షువరుల
మోర్చితిరిగాక తురకలయొదటికెల్ల, భ...85
సీ. నలనీలకుముదసేనానాయకోత్తముల్
బలసి ముంగల బరాబరులుసేయ

హనుమయు జాంబవదాంగదాదులు నిల్చి
యంచలంచలను జోహారు లిడఁగ
వరుస సుగ్రీవ గవయ గవాక్షాదులు
నొరసి మిన్నంటి చామరలు వీవ
పరమభాగవత ఖేచరసిద్ధచారణుల్
జయజయ శబ్దసంచయము నుడువ
తే. సురలు విరులు గురియఁ బోలవరమునుండి
భద్రగిరి జేరువేడ్కలు బ్రస్తుతింతు, భ... 86
సీ. అంగ వంగ కళింగ బంగాళ నేపాళ
రాజులకెల్ల శ్రీరాములాజ్ఞ
ఘూర్జర కొంకణ కుకుర కొంకణ చోళ
రాజులకెల్ల శ్రీరాములాజ్ఞ
చోట సింధు మరాట లాట మత్స్య విదర్భ
రాజులకెల్ల శ్రీరాములాజ్ఞ
పాంచాల సౌరాష్ట్ర బర్బర మగధాంధ్ర
రాజులకెల్ల శ్రీరాములాజ్ఞ
తే. దివ్యతిరునాళ్లకు సమస్తదేవవరులు
రావలయునంచుఁ జాటింపఁగావలయును, భ...
సీ. శ్రీరామచంద్రులు సీతాసమేతులై
వచ్చిరి భద్రాద్రివాసమునకు
జయనామవత్సర చైత్రశుద్ధాష్టమి
తరువాతదినమందుఁ దగ వివాహ

ఘనయ మార్గమునందు నొరయ సత్రములు బల్
చలువపందిరులు వెచ్చనిజలములు
శీతోదకంబులు చిక్కనిమజ్జిగల్
నిమ్మపండ్లరసంపుసీరు చల్ల
తే. లాదిగాఁగల్గు ద్రవ్యంబు లమరఁజేయ
వలయునని వేగఁ బంపుఁడీ వాయుసుతుని, భ...
సీ. తిరిగి రాములు భద్రగిరి కేఁగువార్త లా
లించెనా వజ్రి తాలీ లోసంగు
అవనిజాధిపుఁడు భద్రాద్రిఁ జేరుట వినఁ
గల్గెనా జముఁడు చొకట్లొసంగు
దశరథాత్మజుఁడు స్వస్థానంబు కరుగుట
వినిరొనా వరుణుండు మణు లొసంగు
భరతాగ్రజుఁడు నిజపురము కేతెంచుట
విన్నచో ధనము కుబేరుఁ డొసఁగు
తే. ననుచు నల నీల జాంబవ దంగదాదు
లమరియున్నారు శుభవార్త లరసి చెప్ప, భ...
సీ. కలిమిచే బుధులను గానవేరనివారి
వారించెఁ గరుణచే వదినెగారు
నెరిపేదనైనను నిల్పి చేపట్టియు
ధీరునిఁ జేయు పత్నీలలామ
పతితాత్ము నైనను బావనుగాఁ జేయు
గుణవతి ముద్దులకూఁతు రరయ

యవివేకినైన విద్యావంతునిగఁ జేసి
గురురూప మొనరించుఁ గోడ లెన్న
తే. యిట్టిసంపత్తి నీకుంట యెఱిఁగి యెఱిఁగి
కొలిచితిని వేగ నాకేమి కొదువ యింక, భ...
సీ. దయశాలి తల్లి యుదారసాహసుఁ డప్ప
భూభారకుఁడు శయ్య పుష్పబాణుఁ
డరయ పుత్త్రుఁడు శీతకరుఁడు మఱంది వా
సవసూను విష్ణుఁ డైశ్వర్యయుతుఁడు
నెచ్చెలి దేవయోని దలంప మనుమఁడు
రత్నాకరం బల్లు రమణి చెన్న
రణశూరుఁ డన్న సారసనేత్ర వర్ణింప
నవతారమూర్తి నీ వవనిలోన
తే. ఇట్టిమిమ్ముఁ గొల్చు నామది కితరబుద్ధు
లమర నేర్చునె యెన్నిజన్మములకైన, భ... 91
సీ. పరుస విద్యలు చెప్ప వదినె సరస్వతి
యాయువు దయసేయ నన్న యజుఁడు
ముదమీయ నక్షత్రములు మేనయత్తలు
మాకిష్టపడఁ జందమామ యనసి
పాపముల్ బాప యప్ప దివిజగంగ శ్రా
నైశ్వర్య మొసఁగ శ్రీహరుఁడు బావ
మాతల్లి ముల్లోకమాత కమ్మనిదీవ
పోషకుఁడవు తండ్రి పోసఁగ నీవ

తే. యిన్ని గుణము లింట గల్గుట యెఱిఁగి యితర
దైవముల వేఁడ నాకేల దైవరాయ, భ... 92

✓సీ. బలుసాకు మెక్కి ద్రౌపదిచేత వనములోఁ
బాండవావళిని గాపాడినట్లు
సరవి తెచ్చిన పండ్లసారం బనుభవించు
చెంచుముద్దియను రక్షించినట్లు
అడిగి తెచ్చిన ముక్కయటుకులు భక్షించి
చెలఁగి బాపని ధన్యుఁ జేసినట్లు
పెట్టగానని తొటిరొట్టెకు బ్రతిమాలి
ముసలియవ్వకుఁ గీర్తి యొసఁగినట్లు
తే. పూసపాటినృపాలురఁ బ్రోవఁ దలఁచి
తెచ్చుకొంటిరొ మీకర్చు వెచ్చమునకు, భ...

✓సీ. గోత్రికులని పాలుగొట్టి పోలేక మీ
యంశభూతులటంచు నడిగినావొ
పేరుమోసినకట్న మారసికొంటివో
శూరులనుచు నండఁ జేరినావొ
మీనౌకరులలోన మీఱి మమ్మిట దెచ్చె
ననఁ జూపి వ్యయముల కడిగినావొ
స్థలము వంశజమీరొరునిపోలిక (?)
బలుకష్టసుఖములు దెలిపినావొ
తే. యెట్టు దయచేసిరయ్య మీపట్టు మీకుఁ
బూసపాటికులోద్భవుబాస యెఱిఁగి, భ... 94

సీ. రవికులోత్తమ దశరథరాజనందన
తాటకమదవిమర్దన మునీంద్ర
మఘుఃరిపాలన మారీచహర యహ
ల్యాశాపమోచన హరశరాస
నభంగనిపుణ జానకీనాథ దుర్వార
భార్గవరామగర్వప్రనాశ
పితృవాక్యపాలన ప్రీతచతుర్దశ
లోకదుష్టనిశాటభేకసర్ప
తే. దైత్యమర్దన సుకలాప సత్యదీప
మౌనిమానసనారసమత్తమధుప, భ... 95

సీ. రణభీమ దైత్యమారణహోమ పుణ్యకా
రణనామ వినుతచారణలలామ
వనచార పతితపావనసార మౌనిభా
వనపూర వీరరావణకుఠార
జనరక్షకృతపుణ్యజనదూర వరభక్త
జనపక్షసత్ప్రియోజననిరీక్ష
జితదోష మౌనిపూజిత శేషశయన వా
రధిశోష పార్థసారథ్యవేష
తే. సరసగుణధామ రవికులసార్వభౌమ
దశరథసుపుత్ర దేవ సీతాకళత్ర, భ... 96

సీ. వరరూపలావణ్య వైభవాత్రిశరణ్య
దేవాగ్రగణ్య పార్థివవరేణ్య

ఘననీరదనిభాంగ ఖగనాయకతురంగ
విజితహేమతురంగ కుజనభంగ
మానిమానసభృంగ మథితఘోరభుజంగ
పరిపాలనప్లవంగ ప్రణుతగంగ
భక్తజవనమిత్ర పావనచారిత్ర
శతముఖస్తోత్ర కౌసల్యపుత్ర
తే. ధన్యగుణసాంద్ర రఘుకులతారకేంద్ర
సవనసంరక్ష యాశ్రితజనకలాప, భ... 97
సీ. జలజాక్ష ఘనరాక్షసవిపక్ష మునిపక్ష
రణశూర వరచారరఘుకుమార
అరిశోష మునివేష సురపోష మృదుభాష
రఘుపుంగవ భుజంగరాజభంగ
శరచాపధర పాపహర భూపకులదీప
రతిరాజజయతేజ హితసమాజ
మురభీమ సురసోమ వరనామ గిరిధామ
సురపుంగవశుభాంగ సుప్రసంగ
తే. భక్తపరిపాల గుణలోల భవ్యశీల
దివ్యమంగళవిగ్రహ దీనరక్ష, భ... 98
సీ. శరణు త్రిలోకరక్షణ మానిసన్నుత
శరణు సద్భక్తరంజనచరిత్ర
శరణు విశ్వామిత్రసవనసంరక్షణ
శరణు గౌతమపత్నిశాపహరణ

శరణు మారీచభంజన వార్ధిబంధన
శరణు ప్లవంగపోషణ ముకుంద
శరణు వైకుంఠవాస విశాలలోచన
శరణ మిక్ష్వాకువంశజ మహాత్మ
తే. శరణు వాసవనుత శేషశయన శరణు
శంఖచక్రగదాఖడ్గశార్ఙ్గహస్త, భ... 99

సీ. రామదాసాదుల రక్షించినట్టుల
నెలమితోఁ గుచేలు నేలినట్లు
ప్రహ్లాదనారదప్రభృతిఁ బ్రోచినయట్లు
సరవితో ముచికుందు సాఁకినట్లు
అల ద్రౌపదికి వల్వలాదుకొన్నట్టుల
గజరాజు నవనిలోఁ గాచినట్లు
శబరివిందుకు సంతసంబు నొందినయట్లు
మహిని ఘంటాకర్ణు మనిచినట్లు
తే. నన్ను దయ నేలు నేరము లెన్న కవని
మూఢచిత్తుఁడ నవివేకములు హరించి, భ...

సీ. సర్వధారనుపేరి సంవత్సరంబున
ధంసాకు వెలచి యిద్దరికి వచ్చి
పోలవరంబులోఁ బొలుపొంద నై దేండ్లు
వనవాస మొనరించి వరుసతోడ

శాక్తేయమతయుతు సంహార మొనరించి
మంత్రాంగశక్తి యిమ్మహిని వెలయ
తగ పూసపాటి విజయరామరాజసీ
తారామరాజులతో రయమున
తే. విజయసంవత్సరంబున విజయముగను
భద్రగిరి కేఁగితౌనయ్య భద్రముగను, భ...

సీ. మొదలఁ గావ్యము లేశమును బఠింపఁగలేదు
శబ్దజాలములవాసన యెఱుంగ
ధర విభక్తిజ్ఞానసరణి యేమియు లేదు
లక్షణశక్తి చాలదు తలంప
గ్రంథశోధకుఁడను గాను వ్యాకరణసూ
త్రము లవలేశమాత్రము నెఱుంగ
అవని మీదివ్యనామామృతాసక్తిచేఁ
బూనితి నీకావ్యబూటకంబు
తే. మున్ను నన్ను మరా మరా యన్నఘనుని
పగిది దయజూడవలయు నాపదలు దోలి, భ...

నదులు తీరద్వయం బదలించి పాఱుచో
నెదురేఁగు మీనముల్ గదులు గూడి
వనవసంతాగమదినములఁ గోయిలల్
మొగమిచ్చి పలుకును వగలు గులుక

సనవి మే ఘోత్పత్తి సమయంబునను శిఖ
పరికించి యాడు సంబరము గాంచి
సిరిగల్గు వేళలఁ బరమునయాళురై
పు బంధుజనములు పూజసేతు
తే. రిపుఁ కాలంబులను వారి లెగ్గుసేతు
లేషి పరించు మాయలసామి నేఁడు, భ...

సీ. సనాతనోద్ధుగ విభ హిమముఖానుని
యేల పుట్టించెనో యిలను బ్రహ్మ
పుట్టించెఁ గాక యీపురుషులోకల నేల
ఘాజీలు జేగని పలుకుఁ జేసె
పల్కు జేసినవాఁడు పదవి చాల యొసంగి
ధర జాల్దుంగు...పేరయేల
తెచ్చెఁ దెచ్చినవాఁడు దృఢచిత్తుగాఁ జేసి
ధంసాయను కితాబు ధరణి నొసఁగె
తే. యొసఁగి మిము గెల్చు సాహస మొనర యేలఁ
జేసెనో యని మది చింత చేయ వలదు, భ...

సీ. రమణకౌండిన్యగోత్రపవిత్రుఁడను లింగ
నకుఁ బౌత్రుఁడను బెద్దనకును బుత్ర
వరుఁడఁ బేరయనామధరుఁడ భల్లావంశ
వనధిసోముఁడ బుధవర్గ మలర

వలస వేంచేసిన వరుస యాస్పదము నా
మదిలోన భావించి ముదమెలర్ప
ఘనత వ్యాజస్తుతిగా నొనర్చితి సీస
శతక మష్టోత్తరశతము గాఁగ
తే. చిత్తగింపుము హంసంబు క్షీరములను
గ్రాహ్య మొనరించుచందంబు గడలుకొనఁగ, భ.

౮. కేశవ మాధవ కృష్ణ హృషీకేశ
నారాయణ ముకుంద నారదనుత
పద్మనాభాచ్యుత ప్రద్యుమ్న శ్రీధర
వామన గోవింద వాసుదేవ
విష్ణ్వనిరుద్ధ త్రివిక్రమాధోక్షజ
నారసింహ జనార్దన మధుసూద
న యుపేంద్ర సంకర్షణ పురుషోత్తమ హరి
దామోదరానంత దానవారి
తే. అఖిలలోకాధినాథ దివ్యాంఘ్రిపద్మ
ములకుఁ బ్రణమిల్లెదను ముదమలర నేలు, భ.

౦. జయ రఘుకులదీప జయ దశరథపుత్ర
జయ భరతాగ్రజ జయ ముకుంద
జయ తాటకాంతక జయ దుఃఖపరిపాల
జయ యహల్యాపోష జయ యుపేంద్ర

జయ హరధనుఖండ జయ జానకీనాథ
జయ భృగుసుతభంగ జయ కృపాబ్ధి
జయ వనసంచార జయ వాలిమర్దన
జయ వార్ధిబంధన జయ మురారి
తే. రావణాంతక సాకేతరమణ నీదు
వలస శతకము వినువారివలస లుడుగు
భద్రగిరివాస శ్రీరామభద్ర దాస
పోషబిరుదాంక రఘుకులాంబుధిశశాంక

సంపూర్ణము.

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1928